# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 253 | వరంగల్ | మంగళవారం, 06 జులై 2026 | పేజీలు : 02


## అన్ని అంశాలను పరిగణలోకి తో
# పీసీసీ కమిటీల ఏర్పాటు

- చౌకబారు వ్యవహారాలు నా దగ్గర పని చేయవు
- మంచిగా ఉంటే 100శాతం సహకరిస్తా
- నన్ను కాదని గడ్డి పరక కూడా తీయలేరు.
- నేను తప్పు పని చేయను మీకు తలవంపులు తీసుకురాను
- అందరం కుటుంబ సభ్యులుగా కలిసి ఉందాం.
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, స్టేషనన్‌ఘన్‌పూర్ :** రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి, రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మన ముందు ఉన్న ఏకైక లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వేన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా నియామకం అయిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పరిచయ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులకు ఆర్డర్ కాపీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ జెండా రేపరేపలాడాలని అందుకు మనందరం కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. జిల్లా కమిటీల ఏర్పాటు, మండల అధ్యక్షుల నియామకం పిసిసి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుందని ఇందులో ఎవరి ప్రమేయం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, హన్మకొండ, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధన్యత

- గ్రీవెన్స్ వినతులు పెండింగ్ లో ఉండొద్దు
- అధికారులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు

**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి తమ సమస్య ల పైన వినతులను సమర్పించే ప్రజలకు నమ్మకం కలిగేలా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కారించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వినతిపత్రాలను స్వీకరించారు. కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుని..వారి సమస్యలను అడిగి తెలుసుకుని.. సమస్య పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గ్రీవెన్స్ కి 396 వినతులు వచ్చాయి. డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటు నమోదు చేయాలి

- **బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ**
- **మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయాలని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో BLA (Booth Level Agents) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ అధ్యక్షత వహించి ఈ కార్యక్రమంకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ బీఎల్ఏ లకు పలు దిశానిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ తమ పరిధిలోని ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు ఫోరం అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ , తీగారం సర్పంచ్ బేతి కుమార్, బమ్మెర సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్, హట్యా తండ సర్పంచ్ కునుసోత్ బిచ్య, విస్నూరు సర్పంచ్ బాలగాని రజిత యాకయ్య,పాలకుర్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడు , పాలకుర్తి దేవస్థానం



మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, బీసీ సెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్య భాస్కర్,సేవా ధల్ అధ్యక్ష్ ఆదినారాయణ హాజరయ్యారు. వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు , బిఎల్ఏ లూ ముఖ్య నాయకులు పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే సమావేశానికి హాజరైన బీఎల్ఏలందరికీ బుక్‌లెట్లు, గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) పంపిణీ చేశారు.

# లక్ష్మీనారాయణ నాయక్‌కు సన్మానం



**పాలకుర్తి వాణి, జనగామ :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులైన డా. లక్ష్మీ నారాయణ ని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. లక్ష్మీ నారాయణ నియామకం ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ, ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరు భార్గవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మానస భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

పాలకుర్తి వాణి, దేవరుప్పుల : ధర్మపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 201112 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మూడ మెఘ్య, బానోత్ రాజేందర్, భూక్యా రాజు, చేను శ్రీకాంత్, ఏడెల్లి ప్రశాంత్, దౌపటి ప్రశాంత్, గ్రామ సర్పంచ్ దౌపటి.అశ్విని రవి గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ లో వసతులు కరువు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో బీసీ హాస్టళ్లలో కనీస వసతులపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. పాలకుర్తి మండలంలోని బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న కనీస వసతులపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని హాస్టళ్లు పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వసతుల పరిస్థితులను తెలుసుకునేందుకు ఈ సర్వే చేపట్టారు. ఈ సర్వేకు సంబంధిత అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని కెవిపిఎస్ నాయకులు
కెవిపిఎస్ జనగామ జిల్లా నాయకులు కాకర్ల రమేష్ కోరారు.

# జర్నలిస్టు రాపోలు లక్ష్మణ్ కు నివాళులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు రాపోలు లక్ష్మణ్ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాపోలు లక్ష్మణ్ నిజాయితీ, నిష్పాక్షికత, ప్రజాహితం అనే విలువలను కాపాడుతూ పాత్రికేయ రంగంలో విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామవరపు సునీల్,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ మానస భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిట్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామం బూత్ 9 బీజేపీ ఉపసర్పంచ్ ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ ఈర్ల రాజు అధ్యక్షతన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బీజేపీ జనగామ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామ గ్రామన పార్టీని విస్తరించే విధంగా కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు లాకావత్ రవి, మండల కార్యదర్శి గానగణ రాజు, బూత్ అధ్యక్షులు కేర్ల కరుణాకర్,పార్టీ నాయకులు డాబా సోమయ్య,కోతి బిక్షపతి,బక్క అనిల్, ఉప్పానుతుల పుల్లయ్య, ఈరెలి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**పాలకుర్తి :** డా "శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రం లో బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆద్వర్యంలో నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవి కుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు అని అన్నారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ మూఖర్జీ,ఆయన త్యాగాలు, ఆదర్శాలు మనకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,,మండల ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్,దేవసాని కృపాకర్, ఐరెనేని రామ రావు,వేమునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాపోలు లక్ష్మణ్‌కు కాంగ్రెస్ నేతల నివాళి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ రాపోలు లక్ష్మణ్ దశదిన కర్మ కార్యక్రమం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించారు. పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ లు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో అందరికీ ఆత్మీయులుగా ఉంటూ, నిజాయితీ, నిబద్ధతతో జర్నలిజం రంగంలో రాణించారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ మండలాధ్యక్షులు గాదెపాక భాస్కర్, సేవా దళ్ రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, తీగారం సర్పంచ్ బేతి కుమార్, దుబ్బ తండ సర్పంచ్ రవి, బొమ్మెర సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్, హరిజన కాలనీ సర్పంచ్ అనూష రవి, బిర్రు సోమన్న,హాట్యా తండా సర్పంచ్ బిచ్యా నాయక్ నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షుడు కొండా శ్రీను, నాయకులు ఆకుల నాగరాజు, మాజీ సర్పంచ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341